



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02 4PM




## H-1B వీసా ఫీజు భారీగా పెంపు

నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుల ఫీజులను పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. హెచ్-1బీ, ఎల్-1, ఈబీ-5 వంటి వీసాల ఫీజులు పెంచుతున్నట్లు తెలిపింది. హెచ్-1బీ ఫీజు 460 డాలర్ల నుంచి 780 డాలర్లకు, ఎల్-1 ఫీజు 460 డాలర్ల నుంచి 1,385 డాలర్లకు, ఈబీ-5 వీసాకు 3,675 డాలర్ల నుంచి 11,160 డాలర్లకు పెంచుతున్నట్లు వెల్లడించింది. కొత్త వీసా ఫీజులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని బైడెన్ సర్కారు స్పష్టం చేసింది.

బంగారం ధర ₹63,600 10 GRMS 24 CARAT

వెండి ధర 1KG 78,000

సెన్సెక్స్ 72,399 754

నిఫ్టీ 21,954 257

చికెన్ ధర 1KG ₹260

గుడ్ల ధరలు డజన్ ₹68



## సోరెన్ అరెస్ట్‌పై స్పందించిన ఎంపీ జైరామ్ రమేష్

జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్టుపై కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ స్పందించారు. 'ప్రధాని మోదీ, అమిత్ షావి వేధింపులు, ప్రతీకార రాజకీయాలు. ఏ సీఎం అయినా సరే ఈ విధంగా చర్యలు తీసుకోవడం బాధాకరం. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం. ఈడీ, సీబీఐ, ఐటీ సహాయంతో ప్రతిపక్ష నేతలపై దాడులు జరుగుతున్నాయి' అని విమర్శించారు.

## ఈడీ విచారణకు ఐదోసారి కేజ్రీవాల్ గైర్హాజరు!



ఆమ్ ఆద్మీపార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణకు మరోసారి గైర్హాజరు కానున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఈడీ విచారణకు హాజరు కాకూడదని కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారు. ఈడీ నోటీసులను అక్రమమని, చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. కాగా లిక్కర్ కేసులో గత నాలుగు నెలల్లో నాలుగుసార్లు తమ ఎందుట విచారణకు హాజరు కావాలంటూ కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. అయితే ప్రతిసారి ఆయన విచారణకు హాజరు కాలేదు. శుక్రవారం విచారణకు హాజరు కావాలని బుధవారం మరోసారి ఈడీ సమన్లు పంపింది. ఈ నోటీసులకు సైతం కేజ్రీవాల్ హాజరు కాలేదు. అయితే ఈడీ పదేపదే నోటీసులు జారీ చేయడం వెనక కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపిస్తుంది. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమని, దీని ద్వారా ఢిల్లీ ప్రభుత్వాన్నిపడగొట్టాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించింది. అయితే అది ఎప్పటికీ జరగకుండా చూస్తామని తెలిపింది. కాగా గతంలో నవంబర్ 1న తొలిసారి ఢిల్లీ సీఎంకు ఈడీ సమన్లు జారీ చేసింది. తరువాత డిసెంబర్ 21, ఈ ఏడాది జనవరి 3, జనవరి 18న నోటీసులు ఇవ్వగా.. సీఎం అరవింద్ కేజ్రీవాల్ వాటిని భేఖతారు చేశారు.

## రెండో టెస్టుకు సర్ఫరాజ్ ఖాన్ నో చాన్స్



టీమిండియా తరఫున అరంగేట్రం చేయాలన్న సర్ఫరాజ్ ఖాన్ నిరీక్షణ కొనసాగుతోంది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు సందర్భంగా ఈ ముంబై బ్యాటర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టడం ఖాయమని అభిమానులతో పాటు భారత మాజీ క్రికెటర్లు కూడా భావించారు. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం అతడికి మరోసారి మొండిచేయి చూపింది. తుదిజట్టులో చోటు కోసం మధ్యప్రదేశ్ ఆటగాడు రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్‌ల మధ్య పోటీ నెలకొన్న తరుణంలో పాటిదార్ వైపే మొగ్గు చూపింది. ఇప్పటికే టీమిండియా తరఫున వన్డేల్లో ఎంట్రీ ఇచ్చిన పాటిదార్‌కే టెస్టు క్యాప్ కూడా అందించింది. దీంతో సర్ఫరాజ్‌కు నిరాశ తప్పలేదు. ఈ నేపథ్యంలో సర్ఫరాజ్ ఖాన్ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. "పాపం.. సర్ఫరాజ్ ఖాన్‌కు మరోసారి అన్యాయం జరిగింది. ఇన్నాళ్లు జట్టుకు ఎంపికే చేయలేదు. ఈసారి ఛాన్స్ ఇచ్చారనుకుంటే తుదిజట్టులో ఆడించడం లేదు. అసలు అతడిని ఎందుకు పక్కనపెట్టారో కాస్త వివరించగలరా? మీ నిర్ణయాలు మాకైతే అంతుపట్టడం లేదు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లండ్-ఏ జట్టుపై భారత్- ఏ తరఫున సెంచరీ బాది ఫామ్‌లో ఉన్నా కూడా సర్ఫరాజ్ ఖాన్ ఆట తీరుపై మీకు నమ్మకం కుదరలేదా? ఇంకెన్నాళ్లు అతడు ఎదురు చూడాలి?" అంటూ సెలక్టర్లపై ఫైర్ అవుతున్నారు. కాగా తొలి రెండు టెస్టులకు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి దూరం కాగా.. అతడి స్థానంలో రజత్ పాటిదార్ జట్టులోకి వచ్చాడు. మరోవైపు.. మొదటి టెస్టు తర్వాత రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ గాయపడటంతో వారి స్థానాల్లో సౌరభ్ కుమార్, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్‌లకు రెండో టెస్టుకు ఎంపిక చేసింది బీసీసీఐ. ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విశాఖపట్నం వేదికగా డాక్టర్ వైఎస్సార్ స్టేడియంలో ఇరు జట్ల మధ్య శుక్రవారం రెండో టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేస్తోంది. ఇక కేఎస్ భరత్‌కు సొంతమైదానంలో ఇదే తొలి మ్యాచ్ కావడం విశేషం. ఈ నేపథ్యంలో.. ఇలాంటి అవకాశం రావడం తనకు గర్వకారణమంటూ భరత్ సంతోషం వ్యక్తం చేశాడు.




## రూ.47.65 లక్షల కోట్లు ఇలా కేటాయించారు..

బడ్జెట్ 2024-25లో రూ.47.65 లక్షల కోట్లను ప్రకటించిన నిర్మలా సీతారామన్ వివిధ రంగాలకు వేలకోట్లు కేటాయించారు. ఇందులో రక్షణ రంగానికి, జాతీయ రహదారులు, రైల్వే, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, హోం శాఖకు పెద్ద పీట వేశారు. కథనంలో ఏ శాఖకు ఎంత కేటాయించారు. ఎక్కువ దేనికి, తక్కువ దేనికనే వివరాలు వివరంగా తెలుసుకుందాం.

### వివిధ రంగాలకు కేటాయింపులు

| | |
|---|---|
| రక్షణ రంగం | రూ. 621000 కోట్లు |
| పెన్షన్లు | రూ. 239612 కోట్లు |
| ఎరువుల రాయితీ | రూ. 164000 కోట్లు |
| ఆహారం | రూ. 205250 కోట్లు |
| పెట్రోలియం | రూ. 11925 కోట్లు |
| వ్యవసాయం, అనుబంధరంగాలు | రూ. 146819 కోట్లు |
| వాణిజ్యం, పరిశ్రమలు | రూ. 45,958 కోట్లు |
| ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి | రూ. 5900 కోట్లు |
| విద్య | రూ. 124638 కోట్లు |
| ఇంధనం | రూ. 76302 కోట్లు |
| విదేశీ వ్యవహారాలు | రూ. 22154 కోట్లు |
| ఆర్థికం | రూ. 87642 కోట్లు |
| ఆరోగ్యం | రూ. 90171 కోట్లు |
| హోం శాఖ | రూ. 202868 కోట్లు |
| వడ్డీ చెల్లింపులు | రూ. 1190440 కోట్లు |
| ఐటీ, టెలికామ్ | రూ. 115752 కోట్లు |
| ప్లానింగ్, స్టాటిస్టిక్స్ | రూ. 6291 కోట్లు |
| గ్రామీణాభివృద్ధి | రూ. 177000 కోట్లు |
| శాస్త్రీయ విభాగాలు | రూ. 32169 కోట్లు |
| సామాజిక సంక్షేమం | రూ. 56501 కోట్లు |
| ట్యాక్స్, అడ్మినిస్ట్రేషన్ | రూ. 203297 కోట్లు |
| జీఎస్టీ పరిహార నిధి | రూ. 150000 కోట్లు |
| రాష్ట్రాలకు నగదు బదిలీలు | రూ. 286787 కోట్లు |
| రవాణా | రూ. 5440039 కోట్లు |
| కేంద్రపాలిత ప్రాంతాలు | రూ. 63541 కోట్లు |
| పట్టణాభివృద్ధి | రూ. 77524 కోట్లు |
| రక్షణ రంగం | రూ. 621000 కోట్లు |
| పెన్షన్లు | రూ. 239612 కోట్లు |
| ఎరువుల రాయితీ | రూ. 164000 కోట్లు |
| ఆహారం | రూ. 205250 కోట్లు |
| పెట్రోలియం | రూ. 11925 కోట్లు |
| విద్య | రూ. 124638 కోట్లు |
| ఇంధనం | రూ. 76302 కోట్లు |
| విదేశీ వ్యవహారాలు | రూ. 22154 కోట్లు |
| ఆర్థికం | 87642 కోట్లు |
| ఆరోగ్యం | రూ. 90171 కోట్లు |
| హోం శాఖ | రూ. 202868 కోట్లు |
| వడ్డీ చెల్లింపులు | రూ. 1190440 కోట్లు |
| ఐటీ, టెలికామ్ | రూ. 115752 కోట్లు |
| ప్లానింగ్, స్టాటిస్టిక్స్ | రూ. 6291 కోట్లు |
| గ్రామీణాభివృద్ధి | రూ. 177000 కోట్లు |
| శాస్త్రీయ విభాగాలు | రూ. 32169 కోట్లు |
| సామాజిక సంక్షేమం | రూ. 56501 కోట్లు |
| ట్యాక్స్, అడ్మినిస్ట్రేషన్ | రూ. 203297 కోట్లు |
| జీఎస్టీ పరిహార నిధి | రూ. 150000 కోట్లు |
| రాష్ట్రాలకు నగదు బదిలీలు | రూ. 286787 కోట్లు |
| రవాణా | రూ. 5440039 కోట్లు |
| కేంద్రపాలిత ప్రాంతాలు | రూ. 63541 కోట్లు |
| పట్టణాభివృద్ధి | రూ. 77524 కోట్లు |

## అంబాజీపేట మ్యారేజి బ్యాండు రివ్యూ

నటుడు సుహాస్ హీరోగా శివాని నాగారం హీరోయిన్ గా పరిచయం అవుతూ దర్శకుడు దుష్యంత్ కటికనేని తెరకెక్కించిన ఆవైటెడ్ చిత్రం "అంబాజీపేట మ్యారేజీ బ్యాండు". కాగా ఈ చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం !

అంబాజీపేట అనే ఊర్లో వెంకట్ (నితిన్ ప్రసన్న) పెద్ద మనిషిగా చెలామణి అవుతుంటాడు. ఊర్లో సగం మంది వెంకట్ దగ్గర అప్పులు తీసుకుని వడ్డీలు కట్టుకుంటూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. అదే గ్రామంలో మల్లి (సుహాస్) మ్యారేజి బ్యాండులో పని చేస్తుంటాడు. మల్లి అక్క పద్మ (శరణ్య) అదే ఊర్లో స్కూల్ టీచర్‌గా పని చేస్తుంటుంది. వెంకట్ వల్లే పద్మకి ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. దాంతో, పద్మ తనకు ఇష్టం లేకపోయినా ప్రతి ఆదివారం వెంకట్ దగ్గరకు వెళ్లి అతని వ్యాపారాలకు సంబంధించిన లెక్కలు రాస్తుంటుంది. మరోవైపు, వెంకట్ చెల్లి లక్ష్మీ (శివానీ)తో 'మల్లి' ప్రేమలో పడతాడు. శివాని కూడా మల్లిని ప్రేమిస్తోంది. ఆ తర్వాత జరిగిన నాటకీయ పరిణామాలు ఏమిటి ?, కులం, డబ్బుని చూసుకుని అహంకారంతో రెచ్చిపోయిన వెంకట్ కి.. మల్లి, మరియు అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ గ్రూప్ ఎలా బుద్ధి చెప్పింది ?, చివరకు మల్లి ప్రేమ కథ ఎలా సాగింది ? అన్నది మిగిలిన కథ. కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రంలో కొన్ని ఎమోషన్స్ అండ్ ప్లే అలాగే సినిమాలో ఇచ్చిన మెసేజ్ ప్రేక్షకుల మనసును కదిలిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలి అంటే.. సామాజికంగా వెనుకబడిన అణగారిన వర్గాల మనోభావాలను ఆవిష్కరించే చిత్రం ఇది. వాస్తవిక కథతో పాటు కథనం కూడా చాలా వాస్తవంగా సాగడంతో సినిమా పై ఆసక్తి పెరుగుతుంది. ఏ తప్పు చెయ్యని వారిని కులం పేరుతో అగ్ర కుల సమాజం మానసికంగా హింసించే సన్నివేశాలు కూడా చాలా ఎమోషనల్ గా సాగుతూ ఆకట్టుకుంటాయి. అలాగే, ఆత్మాభిమానంతో ఉండే పద్మ – మల్లి పాత్రలకు – వెంకట్ పాత్రకు మధ్య మొదలైన వైరం.. ఈ గొడవల్లో మల్లి, లక్ష్మీల ప్రేమ కథ కొత్త మలుపు తీసుకోవడం, చివరకు వెంకట్ పరిస్థితి ఊహించని విధంగా మారిపోవడం.. ఇలా కథలో దర్శకుడు దుష్యంత్ కటికినేని మంచి ఎలిమెంట్స్ రాసుకుని అంతే సమర్థవంతంగా ఆ సన్నివేశాలను తెరకెక్కించాడు. సుహాస్ నటన అద్భుతంగా అనిపిస్తోంది. మరో కీలక పాత్రలో శరణ్య ప్రదీప్ కూడా చాలా బాగా నటించింది. నితిన్ ప్రసన్న పాత్ర మాత్రం ఈ సినిమాకి ప్రత్యేకం. హీరోయిన్ గా శివాని నాగరం బాగా అలరించింది. అలాగే, జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ, గాయత్రి భార్గవి, సురభి ప్రభావతి, కిట్టయ్య తదితరులు తమ పాత్రల్లో ఒదిగిపోయారు. దర్శకుడు దర్శకుడు దుష్యంత్ పనితీరు సినిమాకే హైలైట్ గా నిలుస్తోంది.

మనసును కదిలించే మెసేజ్ తో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో ఈ అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా ఆకట్టుకున్నప్పటికీ.. కమర్షియల్ అంశాలు పెద్దగా లేకపోవడం, అదేవిధంగా స్క్రీన్ ప్లే చాలా స్లోగా సాగుతున్న ఫీలింగ్ కలగడం వంటి అంశాలు సినిమాకి మైనస్ పాయింట్స్ గా నిలిచాయి. ముఖ్యంగా దర్శకుడు ఫస్ట్ హాఫ్ కథనాన్ని ఇంకా ఆసక్తికరంగా మలిచి ఉంటే బాగుండేది. నిజానికి ప్రధాన పాత్రల మధ్య ఎమోషన్స్ ను బాగా ఎస్టాబ్లిష్ చేసినా... కొన్ని చోట్ల మెలోడ్రామాలా అనిపిస్తోంది. అదే విధంగా ఫస్ట్ హాఫ్ కామెడీ కోసం పెట్టిన అనవసరమైన ఎలిమెంట్స్ కూడా ఎఫెక్టివ్ గా వర్కౌట్ కాలేదు. ప్రధానంగా కొన్ని సన్నివేశాల్లో గ్రిప్పింగ్ నరేషన్ మిస్ అయింది. నేపథ్యం కొత్తగా తీసుకున్నా... కొన్ని సన్నివేశాలు రొటీన్ గానే సాగాయి. సినిమా చూస్తున్నంతసేపు తర్వాత ఏం జరుగుతుంది, ప్రధాన పాత్రలు ఎలాంటి కష్టాల్లో పడతారో అనే ఉత్కంఠ ప్రేక్షకుల్లో ఇంకా పెంచే అవకాశం ఉన్నప్పటికీ దర్శకుడు ఆ దిశగా సినిమాని నడపలేదు. మంచి కథాంశం తీసుకోవడంలో సక్సెస్ అయిన దర్శకుడు అంతే స్థాయిలో ఉత్కంఠభరితమైన కథనాన్ని రాసుకోవడంలో మాత్రం కాస్త వెనుకబడ్డారు. కానీ, దుశ్యంత్ కటికినేని రూపొందించిన సన్నివేశాలు మాత్రం కొన్ని చాలా బాగా ఆకట్టుకున్నాయి. సంగీత దర్శకుడు సంగీతం బాగుంది. సినిమాటోగ్రఫీ వర్క్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఇక దర్శకుడు ఆలోచనను నమ్మి ఇలాంటి వాస్తవిక చిత్రాన్ని నిర్మించినందుకు నిర్మాత ధీరజ్ మోగిలినేనిను అభినందించాలి. ఆయన నిర్మాణ విలువలు కూడా చాలా బాగున్నాయి. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'అంటూ వచ్చిన ఈ ఎమోషనల్ అండ్ మెసేజ్ ఓరియెంటెడ్ ఫిల్మ్ లో చెప్పాలనుకున్న మెయిన్ కంటెంట్ మరియు కొన్ని ఎమోషనల్ సన్నివేశాలు హృదయానికి హత్తుకుపోయాయి. అలాగే నటీనటుల నటన కూడా బాగుంది. కాకపోతే, స్లో నేరేషన్, పూర్తిస్థాయిలో కమర్షియల్ అంశాలు లేకపోవడం, రొటీన్ లవ్ డ్రామా వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. ఓవరాల్ గా ఈ చిత్రంలో ఎమోషనల్ ఎలిమెంట్స్ అండ్ మెసేజ్ మాత్రం ఆకట్టుకుంటాయి.






## సుప్రీంకోర్టులో హేమంత్ సోరెన్‌కు ఎదురుదెబ్బ

సుప్రీంకోర్టులో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టును వ్యతిరేకిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో ప్రస్తుతం తాము జోక్యం చేసుకోమని.. ముందుగా హైకోర్టుకు వెళ్లాలని తెలిపింది. కాగా భూ కుంభకోణంలో తన అరెస్టు అక్రమమంటూ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ హేమంత్ సోరెన్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈడీ జారీ చేసిన సమన్లను చట్టవిరుద్ధం, తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమేనంటూ పేర్కొంటూ వాటిని రద్దు చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్‌లు సంజీవ్‌ఖన్నా, ఎంఎం సుందరేష్, బేల ఎం త్రివేదిలతో కూడిన ప్రత్యేక త్రిసభ ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. కాగా హేమంత్ సోరెన్ మొదట జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే సోరెన్ తరపు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ, హైకోర్టు నుంచి పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఈ ఇద్దరు న్యాయవాదులు గురువారం సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ముందు హాజరై తమ పిటిషన్‌పై అత్యవసర జాబితా కింద విచారించాలని పేర్కొన్నారు.



## రేషన్ కార్డుదారులకు శుభవార్త

రేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంత్యోదయ యోజన కింద రేషన్ షాపుల ద్వారా అందించే సబ్సిడీ పథకాన్ని మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 మార్చి 31 వరకు కొనసాగుతుందని ప్రకటించారు.ఈ పథకంలో భాగంగా ప్రతినెలా ఒక కేజీ చక్కెరను అందిస్తున్నారు. ఈ చక్కెర సేకరణ విధానం, సరఫరా బాధ్యతలను ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయని కేంద్రం తెలిపింది.

# గేమ్ ఆన్ రివ్యూ



గౌతమ్ సిద్ధార్థ్ అలియాస్ సిద్ధు(గీతానంద్) ఓ గేమింగ్ కంపెనీలో పని చేస్తుంటాడు. అదే సంస్థలో పని చేసే మోక్ష(వాసంతి)తో ప్రేమలో ఉంటాడు. టార్గెట్ సరిగా పూర్తి చేయకపోవడంతో అతన్ని ఉద్యోగం పోతుంది. అదే సమయంలో మోక్ష కూడా సిద్ధుకి బ్రేకప్ చెప్పి.. అతని ఫ్రెండ్ రాహుల్(కిరీటీ)తో వెళ్లిపోతుంది. ఉద్యోగం కోల్పోవడం.. స్నేహితుడు మోసం చేయడంతో సిద్ధు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటాడు. అదే సమయంలో ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి సిద్ధుకి ఫోన్ వస్తుంది. 'నీ ముందు తిరుగుతున్న ఈగను చంపేస్తే లక్ష రూపాలయను అకౌంట్‌లో వేస్తాం'అని చెబుతాడు. సిద్ధు ఈగను చంపగానే..అకౌంట్‌లోకి రూ.లక్ష క్రెడిట్ అవుతుంది. దీంతో సిద్ధు ఆత్మహత్య ఆలోచనను విరమించి ఇంటికెళ్తాడు. ఆ తర్వాతి మళ్లీ కాల్ చేసి..'ఇదొక సైక లాజికల్ గేమ్ షో అని, చిన్న పిల్లను ఏడిపిస్తే..రూ.మూడు లక్షలు పంపిస్తామని చెబుతారు. అలా వరుసగా చిన్న చిన్న టాస్కులు ఇస్తూ డబ్బులు పంపిం చడంతో సిద్ధు జీవితమే మారిపోతుంది. అతని జీవితంలోకి తార(నేహా సోలంకి) వస్తుంది. ఇలా లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్న సమయంలో గేమ్‌లో భాగంగా ఓ వ్యక్తిని చంపాలని ఫోన్ కాల్ వస్తుంది.

సిద్ధు ఆ టాస్క్‌ని పూర్తి చేయలేనని చెబుతాడు. ఆ తర్వాత ఏం జరిగింది? అసలు సిద్ధుకి టాస్క్‌లు ఇస్తున్నదెవరు? ఎందుకు ఇస్తున్నారు? సైకాలజిస్ట్ మదన్ మోహన్(ఆదిత్య మీనన్)కు ఈ గేమ్‌తో ఉన్న సంబంధం ఏంటి? సిద్ధు గతమేంటి? తాత సూర్య నారాయణ(సుభలేఖ సుధాకర్) ఎలా చని పోయాడు? అమెరికా నుంచి ఇండియాకు వచ్చిన అర్చన(మధుబాల)కి సిద్ధుకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? సిద్ధు జీవితంలోకి తార ఎలా వచ్చింది? అసలు ఆమె నేపథ్యం ఏంటి? రియల్ టైమ్ గేమ్‌లోకి వెళ్లిన తర్వాత సిద్ధు జీవితంలో ఎలాంటి మలుపులు వచ్చాయి? ఫైనల్‌గా ఏం జరిగింది? అనేదే మిగతా కథ.

ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ. ఏమి సాధించలేక ఆత్మహత్య చేసుకోవ నుకున్న ఓ యువకుడు.. అనుకోకుండా రియల్ టైమ్ గేమ్‌లోకి ప్రవేశిస్తాడు. ఆ ఆట అతని జీవితంలో ఎలాంటి మలుపులు తిప్పింది? అసలు ఆ గేమ్ ఎంచు కోబడడానికి కారణం ఏమిటి, ఈ గేమ్ ఎవరు ఆడుతున్నారు? ఫైనల్‌గా ఏం జరిగింది? అనేది ఈ సినిమా ఇత్తివృత్తం. హీరో లూజర్ నుంచి విన్నర్ గా ఎలా మారాడు అనేది కాస్త ఆసక్తికరంగా చూపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు దయానంద్. గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో నెక్ట్స్ ఏం జరుగుతుందో అన్న సస్పెన్స్‌ని చివరి వరకు బయటపడకుండా జాగ్రత్త పడుతూ కథనాన్ని ముందుకు నడిపే ప్రయత్నం చేశాడు. అయితే ఈ ప్రయత్నంలో దర్శకుడు కొంత వరకు మాత్రమే సఫలం అయ్యాడు. కాన్సెప్ట్ కాస్త డిఫరెంట్‌గా ఉన్నా.. కథనంలో మాత్రం ఆ కొత్తదనం కనిపించలేదు. సినిమా మొత్తంలో తొమ్మిది టాస్క్‌లు ఉంటాయి. వాటిని మరింత బలంగా చూపిస్తే బాగుంటుంది. ఎంత సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నా..తెరపై చూస్తే కొంచెం అయినా రియాలిటీకి దగ్గరగా ఉండాలి. గేమ్ ఆన్‌లో అది మిస్ అయింది. అయితే కొన్ని చోట్ల మాత్ర ఎమోషన్స్ బాగా వర్కౌట్ అయింది. అలాగే యూత్‌ని ఆకట్టుకునే రొమాంటిక్ సన్నివేశాలు కూడా బాగానే ఉన్నాయి. ఓ క్రైమ్ సీన్‌తో సినిమా ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత కథ పదేళ్లు ముందుకు జరుగుతుంది.ఓ లూజర్‌గా హీరోని పరిచయం చేయించాడు దర్శకుడు. ఉద్యోగం పోవడం.. స్నేహితుడు మోసం చేయడంతో హీరో క్యారెక్టర్‌పై జాలీ కలిగించే ప్రయత్నం చేశాడు దర్శకుడు. ఒక్కసారి ఆన్‌లైన్ గేమ్ ప్రారంభం అవ్వగానే.. ప్రేక్షకులకు కూడా థ్రిల్లింగ్‌గా అనిపిస్తుంది. ఈజీ టాస్కులకు పెద్ద మొత్తంలో డబ్బులు రావడంతో..ఏదో జరగబోతుందనేది ప్రేక్ష కుడికి తెలిసినా.. అది ఏంటనే క్యూరి యాసిటీ మాత్రం చివరి వరకు ఉండేలా జాగ్రత్త పడ్డాడు దర్శకుడు.

ఫన్నీ టాస్క్‌లు.. రొమాంటిక్ సన్నివే శాలతో ఫస్టాఫ్ సాఫీగా సాగుతుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచుతుంది. సెకండాఫ్‌లో కథనం కాస్త నెమ్మదిగా సాగుతుంది.హీరో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఎమోషనల్‌కు గురి చేస్తుంది. క్లైమాక్స్ రొటీన్‌గా ఉంటుంది. గేమ్‌లోని టాస్క్‌ని మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్ది ఉంటే సినిమా ఫలితం మరోలా ఉండేది. ఏది ఏమైనా..గేమ్ ఆన్ మాత్రం కాస్త డిఫరెంట్ మూవీ అనే చెప్పొచ్చు.

గౌతమ్ సిద్ధార్థ్ పాత్రలో గీతానంద్ ఒదిగిపోయాడు. యాక్షన్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలలోనూ చక్కగా నటించాడు. తారగా నేహా సొలంకి తెరపై కాస్త హాట్‌గా కనిపించింది. ఆమె పాత్ర ఇచ్చే ట్విస్ట్ అదిరిపోతుంది.



## అనారోగ్యంతో బాలీవుడ్ నటి పూనమ్ పాండే మృతి

బాలీవుడ్ ప్రముఖ నటి పూనమ్ పాండే (32) మృతి చెందారు. గత రాత్రి మరణించినట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో అధికారికంగా ఆమె అనుచరులు ఒక పోస్ట్ చేశారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో ఆమె మరణ వార్త మొదటగా వెల్లడైంది. ఆమె మరణ వార్త గురించి పూనమ్ పాండే పీఆర్ టీమ్ ఇలా తెలిపింది. 'ఈ ఉదయం మాకెంతో చాలా కఠిన మైనది. మా ప్రియమైన పూనమ్ పాండేను కోల్పోయాం. సర్వైకల్ క్యాన్సర్‌తో చికిత్స తీసుకుంటూ మరణించారు. ఆమెతో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరిపట్ల స్వచ్ఛమైన ప్రేమ, ఆప్యాయతలను పంచారు. ఈ దుఃఖ సమయంలో, ఈ విషయాన్ని మేము షేర్ చేసేందుకు ఎంతో చింతి స్తున్నాము. ఆమె ప్రేమను ఎప్పటికీ గుర్తుచేసుకుంటూ ఉంటాం.' అని అందులో ఉంది. పూనమ్ ఉత్తరప్రదేశ్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. పూనమ్ మరణ వార్తను ఆమె పీఆర్ టీమ్ మాత్రమే ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించింది. త్వరలోనే అన్ని విషయాలు చెబుతామని వారు తెలిపారు. పూనమ్ పాండే ప్రముఖ మోడల్‌గా గుర్తింపు పొందారు. 2011 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌కు ముందు ఒక వీడియో సందేశంలో భారత్ ఫైనల్ మ్యాచ్‌లో గెలిస్తే తన దుస్తులు తొలగిస్తానని ఆమె కామెంట్ చేసి వైరల్ అయ్యారు. 2013లో 'నాషా' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె... సినిమాల కంటే ఆమె వివాదాస్పద వ్యాఖ్యలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచారు.




## వివో వై200 5జీ..

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై200 5జీ (Vivo Y200 5G) ఫోన్‌ను గతేడాది అక్టోబర్‌లో ఆవిష్కరించింది. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 1 ఎస్వోసీ, 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. కొత్తగా 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్‌ను మార్కెట్లో ఆవిష్క రిస్తుంది. గత జూలైలో ఆవిష్కరించిన వివో వై27 4జీ, ఏప్రిల్ లో మార్కెట్లోకి వచ్చిన వివో టీ2 5జీ ఫోన్‌లపై ధరలు తగ్గించి వేసింది. తాజాగా మార్కెట్లో ఆవిష్కరించిన వివో వై200 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.23,999లకు అందుబాటులో ఉంటుంది. ఎస్బీఐ, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, డీబీఎస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.2,000 ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ లభిస్తుంది. వివో వై200 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ ధర రూ.21,999 పలుకుతుంది. ఈ ఫోన్ డసర్ట్ గోల్డ్, జంగిల్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.





## 'బబుల్ గమ్' ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్

సుమ కనకాల, రాజీవ్ కనకాల దంపతుల తనయుడు రోషన్ కనకాల తొలిసారిగా హీరోగా పరిచయం అవుతూ తెరకెక్కిన లేటెస్ట్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా మూవీ బబుల్ గమ్. ఈ మూవీని యువ దర్శకుడు రవికాంత్ పేరెపు తెరకెక్కించగా మానస చౌదరి హీరోయిన్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరీ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. ఇటీవల థియేటర్స్ లో రిలీజ్ అయి మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ మూవీ యొక్క ఓటిటి రిలీజ్ డేట్ తాజాగా ఫిక్స్ అయింది. కాగా ఈ మూవీని ఫిబ్రవరి 9న ప్రముఖ తెలుగు ఓటిటి మాధ్యమం ఆహా వారు ప్రసారం చేయనున్నారు. కొద్దిసేపటి క్రితం బబుల్ గమ్ ఓటిటి రిలీజ్ పై అనౌన్స్ మెంట్ పోస్టర్ రిలీజ్ చేసారు. ఇంకా ఈ మూవీలో హర్ష చెముడు, కిరణ్ జి, అనన్య ఆకుల, అను హాసన్, బిందు చంద్రమౌళి తదితరులు ఇతర కీలక పాత్రలు చేసారు.

## అమెరికాతో బిగ్ డీల్ ఓకే.. భారత సైన్యంలోకి అత్యాధునిక డ్రోన్స్



భారత్‌కు అగ్రరాజ్యం అమెరికా శుభవార్త అందించింది. భారత్‌కు 31 ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్లను విక్రయిం చేందుకు బైడెన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు నోటిఫై చేస్తూ అవసరమైన ధ్రువీక రణను అందజేసినట్లు రక్షణ భద్రత సహకార సంస్థ (డీఎస్‌సీఏ) పేర్కొంది. వివరాల ప్రకారం.. అమెరికా, భారత్ మధ్య ప్రిడేటర్ డ్రోన్లపై ఒప్పందం చివరి దశకు చేరుకుంది. దాదాపు 4 బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందంలో భారత్‌కు ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్ల అమ్మకానికి అమెరికా ఆమోదం తెలిపింది. ఈ ప్రతి పాదిత విక్రయం అమెరికా-భారత వ్యూహాత్మక సంబంధాన్ని బలోపేతం చేయడానికి, రాజకీయ స్థిరత్వం, శాంతికి ముఖ్యమైన శక్తిగా కొనసా గనుంది.భారత్‌తో ప్రధాన రక్షణ భాగస్వామి భద్రతను మెరుగుపరచడంలో సహాయం చేయడం ద్వారా యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతు ఇస్తుందని డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా 31 ఎంక్యూ-9బీ స్కై గార్డియన్ డ్రోన్‌లను కొనుగోలు చేయాలని భారత్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే.ఇక, అమెరికా నిర్ణయంతో ఈ మెగా ఒప్పందం ఖరారు దిశగా పెద్ద ముందడుగు పడింది. ఆ డ్రోన్ల వల్ల భారత రక్షణ సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. సముద్ర మార్గాల్లో గస్తీ, నిఘా మెరుగుపడుతుంది. మరోవైపు.. ఈ ప్రతిపాదిత ఒప్పందం కింద భారత్.. తన నౌకాదళం కోసం 15 సీ గార్డియన్ డ్రోన్లు, వైమానిక దళం, సైన్యం కోసం ఎనిమిదేసి చొప్పున స్కై గార్డియన్ డ్రోన్లను సమకూర్చుకోనుంది. కాగా, భారత నౌకాదళం ఇప్పటికే రెండు సీ గార్డియన్ డ్రోన్లను ఉపయోగిస్తోంది.




## కాలు తెగిందని భయపడ్డా

కారు యాక్సిడెంట్‌లో తన కుడి కాలు తెగిపోతుందేమోనని భయపడినట్లు టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ వెల్లడించాడు. ఘోరమైన ప్రమాదం నుంచి కోలుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు. 'నరాలు దెబ్బతింటే కచ్చితంగా కాలును కోల్పో యేవాడ్ని. ఈ విషయం తెలిసి అప్పట్లో చాలా భయపడ్డా. యాక్సిడెంట్‌లో స్థానభ్రంశం చెందిన కాలును తిరిగి యధా స్థానంలోకి తీసుకొచ్చేందుకు ట్రై చేశా. కానీ విపరీతమైన నొప్పి. నా లైఫ్‌లో అలాంటి బాధను తొలిసారి అను భవించా. ప్రమాదం తీవ్రమైందని అర్థమైంది. గాయం నుంచి కోలుకోవ డానికి ప్రతీ రోజు ఒకే రకమైన పని చేయాల్సి వచ్చేది. అది చాలా బోరింగ్‌గా అనిపించింది. కోలుకోవడానికి 16 నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లు చెప్పారు' అని పంత్ పేర్కొన్నాడు.

## హాట్ లుక్‌లో తేజస్వి ప్రకాష్

తేజస్వి ప్రకాష్ తన కెరీర్‌లో ఇప్పటివరకు చాలా టీవీ షోలలో భాగమైంది. ఆమె నటన కంటే క్యూట్‌నెస్‌తో ప్రజల హృదయాలను గెలుచుకుంది. ఇది కాకుండా, తేజస్వి స్టైల్ మరియు డ్రెస్సింగ్ సెన్స్‌కి కూడా ప్రజలు ఆకట్టుకుంటున్నారు. అయితే, గత కొంత కాలంగా, తేజస్వి తన ప్రాజెక్ట్‌ల కంటే తన ప్రేమ జీవితం కారణంగానే వార్తల్లో నిలుస్తోంది. ఆమె తరచుగా బాయ్‌ఫ్రెండ్ మరియు నటుడు కరణ్ కుంద్రాతో సమయం గడపడం కనిపిస్తుంది, అయితే ఆమె తన ప్రతి క్షణాన్ని సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడం మర్చిపోదు.తేజస్వి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఆమె స్టైలిష్ లుక్స్ తరచుగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీలో కనిపిస్తాయి.ఇప్పుడు మళ్లీ తన గ్లామరస్ లుక్స్ చూపించి అభిమానుల దృష్టిని ఆకర్షించింది. తాజా ఫోటోషూట్ కోసం, తేజశ్వి ఐ బ్లూ షేడ్ యొక్క ట్రయల్ షార్ట్ డ్రెస్ ధరించింది. ఆమె సిల్వర్ స్టోన్ హైహీల్స్‌తో జత చేసింది.




## భారీ లాభాల్లో మార్కెట్లు..

అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 843 పాయింట్లు లాభపడి 72,488 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 248 పాయింట్లు పెరిగి 21,946 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.91 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఎల్అండ్‌టీ, మారుతీ షేర్లు మాత్రమే నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్, టెక్ మహీంద్రా, రిలయన్స్, ఎన్‌టీపీసీ, విప్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు అత్యధికంగా లాభప డుతున్న వాటిలో ఉన్నాయి.

